క్లుప్తంగా

మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాంపల్లి

నిజామాబాద్‌నాగారం: మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రేణిగుంట నాంపల్లిని ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దేవేంద్ర ప్రసాద్‌ను నియమించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 1996 నుంచి క్రియాశీలకంగా వర్గీకరణ సాధన కోసం పనిచేసినందుకు నాంపల్లిని నియమించారు. ఈ సందర్భంగా నాంపల్లి మాట్లాడుతూ..సంఘంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా స్థానం కల్పించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దేవేంద్ర ప్రసాద్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి తన వృంతు కృషి చేస్తానని తెలిపారు.

హోరాహోరీగా పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ పట్టణ(నగర) పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం హోరాహోరీగా జరిగాయి. వర్ని రోడ్డులో గల పద్మశాలి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరిగింది. నగరంలో మొత్తం 68 పద్మశాలీ సంఘం తర్పలు.. 5,245 ఓటర్లు ఉన్నారు. వీరిలో 3,917 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 74.68 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి, న్యాయవాది గంగాప్రసాద్ వెల్లడించారు. 4వ టౌన్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తంగా మూడు ప్యానళ్లు పోటీలో ఉండగా, డాక్టర్ శ్రీవనం దేవీదాస్ ప్యానెల్(బాణం గుర్తు), శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి అభివృద్ధి కమిటీ ప్యానెల్(చక్రంగుర్తు)ల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. తుది ఫలితం అర్ధరాత్రి వెలువడే అవకాశం ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపాలి



ధర్పల్లి: ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని కర్రి గుట్టలో మావోయిస్టుల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే ఆపాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఆదివాసులను, మావోయిస్టులను కిరాతకంగా చంపుతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపి, అడవి సంపదలను ఆదివాసులకు చెందేలా విధివిధానాలను రూపొందించాలని కోరారు. నాయకులు బాలయ్య, కారల్ మార్క్స్ , పోశెట్టి, నిమ్మల భూమేష్, గులా హుస్సేన్, తదితరులు ల్గొన్నారు.

జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోల లక్ష్యం



జక్రాన్‌పల్లి: పడకల్ గ్రామంలో ఆదివారం స్వేరో విక్టరీ డేను నిర్వహించారు. ప్రపంచంలో ఎత్తయిన శిఖరాన్ని అధిరోహించిన మాలవత్ పూర్ణ విజయాన్ని పురస్కరించుకొని విక్టరీ డేను నిర్వహించి పదవ తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించినట్లు స్వేరో రాష్ట్ర నాయకులు సాయి తెలిపారు. చదువు విషయంలో ఎల్లవేళలా విద్యార్థులకు స్వేరో నెట్వర్క్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. నాయకులు ఆశన్న, పిల్లి సంజీవ్, ప్రసాద్, పిల్లి గణేష్,సౌందర్య, మణిదీప్ పాల్గొన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం



సిరికొండ: గడ్కోల్‌లో దళితరత్న అవార్డు గ్రహీత, మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి హేమంత్‌కుమార్‌ను మాల సంఘంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. సంఘం నిజామాబాద్ రూరల్ అధ్యక్షుడు సుంకరి రాకేష్, సంఘం పెద్ద మనుషులు తలారి గంగబాపు, తలారి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



శివాజీచౌక్‌లో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



లలితామహల్ థియేటర్ నుంచి దుబ్బ వెళ్లే దారిలో పరిస్థితి..

నగర రోడ్లపై నడవగలమా ?

నిజామాబాద్ నగరంలోని ప్రధాన రహదారులు ఎంతో అందంగా కనిపిస్తాయి. అయితే గల్లీలోని అంతర్గత రోడ్లను చూస్తే మాత్రం అడుకోగుంత.. పైన పటారం.. లోన లొటారంగా చందంగా ఉంది పరిస్థితి. నగరంలోని పలు కాలనీల్లో రోడ్లు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు గుంతల్లో చేరడంతో, రోడ్లు కుంటలను తలపిస్తున్నాయి. నగరంలోని ఆర్యనగర్, టెలికాం కాలనీ, వినాయక్‌నగర్, ఖలీల్‌వాడి , దుబ్బ, వివిధ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. నీరు నిలిచి ఉండటంతో వాహనదారులకు గుంతల లోతు తెలియక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి నగరంలోని అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ – నిజామాబాద్



టెలికాం కాలనీలో రోడ్డు పరిస్థితి



ఆర్యనగర్‌లో ఏర్పడిన గుంతలు



ఖలీల్‌వాడిలో..

ఆర్టిజన్లపై పనిభారం తగ్గించాలి

సుభాష్‌నగర్:విద్యుత్ సంస్థల్లో విధులు నిర్వర్తిస్తున్న ఆర్టిజన్ల డ్యూటీలు సర్క్యులర్ ప్రకారం పని భారం తగ్గించాలని టీవీఏసీ జేఏసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో నిజామాబాద్ డీఈ శ్రీనివాస్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఆర్టిజన్లు పనిభారంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని తెలిపారు. సానుకూలంగా స్పందించిన డీఈ తాము ఎస్‌ఈ ఇచ్చిన సర్క్యులర్‌కు అనుగుణంగానే డ్యూ టీలు చేయిస్తామని హామీనిచ్చారు. జేఏసీ ప్రతినిధులు నల్లూరు నరేష్, బట్టు గంగాధర్, పాకాల మహేష్, ప్రభాకర్, జాదవ్ మురళీ కుమార్, రవీందర్, థామస్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



డీఈకి వినతిపత్రం అందజేస్తున్న ఆర్టిజన్లు, జేఏసీ ప్రతినిధులు

వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రం ఐటీఐ గ్రౌండ్ బ్రాహ్మణ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఖిల్లా రఘునాథ ఆలయంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధం 'ఆపరేషన్ సిందూర్'లో భారత్ విజయానికి సహకరించిన త్రివిధ దళాల సైనికులు వారి కుటుంబాలు క్షేమంగా ఉండాలని, లోక కల్యాణం కోసం హనుమాన్ చాలీసా, శ్రీరామ రక్షస్తోత్రం, కాలభైరవ అష్టకాలను సామూహిక పారాయణం చేశారు. రఘునాథ అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ కోశాధికారి ప్రమోద్ హర్గే మాట్లాడారు. న్యాలం శ్రీనివాస్, దిగంబర్ రావు, మనోహర శాస్త్రి, శశికాంత్ కులకర్ణి, చంద్రశేఖర శర్మ, మచ్చ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు

ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ విఫలం

ఇందల్వాయి: వరిధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ విమర్శించారు. ఇందల్వాయి కొనుగోలు కేంద్రంలో వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరి పంట కొనుగోళ్లలో ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం తీరుపై మండిపడ్డారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు చిన్ను, మాజీ అధ్యక్షుడు నాయిడి రాజన్న, అశోక్, గోపి తదితరులున్నారు.



ఇందల్వాయిలో రైతులతో మాట్లాడుతున్న దినేష్

ఉగ్రవాదం, నక్సలిజంపై ఉక్కుపాదం

• అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉక్కుపాదంతో అణచివేతకు కేంద్రం చర్యలు చేపట్టిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలోభాగంగా నగరంలోని మార్వాడీగల్లి 43వ బూత్‌నెంబర్‌లో నాయకులు, కార్యకర్తలతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే.. ప్రధాని మోదీ సందేశాన్ని వీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధాని మోదీ జాతినుద్దేశించి గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం చూపిన వీరత్వానికి ప్రపంచదేశాలు ఆశ్చర్యపోయాయని తెలిపారు. ఆపరేషన్ కగార్‌తో 2026 మార్చిలోపు దేశంలో నక్సలిజాన్ని నామరూపం లేకుండా చేయాలనే లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. వ్యవసాయరంగంలో దేశం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించిందని, సంగారెడ్డిలో డ్రోన్ ద్వారా 50 ఎకరాల్లో మహిళలు పొలాలకు స్ప్రే చేసిన విధానమే అందుకు నిదర్శనమన్నారు. ప్రపంచ యోగా దినోత్సవంలో జూన్ 21న ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు సీతారాం పాండే, కమల్, కృష్ణ, గోపాల్, వినయ్, ధన్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణ పేదలకు 'ఈడబ్ల్యూఎస్' వరం

సుభాష్‌నగర్: అగ్రవర్ణ పేద విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వరం లాంటిదని, బీజేపీ ప్రభుత్వం పేదలకు విద్య, ఉద్యోగాల్లో ఉపయోగపడే విధంగా రిజర్వేషన్‌ను తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని మాణిక్‌భవన్ స్కూల్‌లో ఆర్యవైశ్య అఫీషియల్స్, ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారం–2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ..అగ్రవర్ణ కులాల్లోని పేదలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. అనంతరం పదోతరగతి, ఇంటర్మీడియేట్, ఎంసెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డీఈవో అశోక్‌తో కలిసి సన్మానించి మెడల్స్‌ను అందజేశారు. అసోసియేషన్ ప్రతినిధులు ధన్‌పాల్ శ్రీనివాస్, ఇంగు ప్రసాద్, రవీందర్, భోజరాజు, చిరంజీవ రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



విద్యార్థులను సన్మానించి, సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్, డీఈవో అశోక్

సిరికొండలో మన్‌కీ బాత్ వీక్షణ

సిరికొండ: ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో బీజేపీ నాయకులు టీవీలో వీక్షించారు. ప్రధాని 122వ మన్ కీ బాత్‌లో మాట్లాడిన అంశాలపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించనున్నట్లు బీజేపీ జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్ తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు గుర్రపు సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

సెలవు వినియోగించుకున్న బల్దియా సిబ్బంది


- మూడు నెలలుగా సెలవు రోజుల్లోనూ విధులు
- 'సాక్షి' కథనానికి బల్దియా బాస్ స్పందన

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులపై పని భారం, ఒత్తిళ్లపై 'సాక్షి' దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. నిన్న ఆదివారం సెలవు కావడంతో కార్యాలయానికి ఉద్యోగులెవరూ రాలేదు. ఒకే ఒక వాచ్‌మెన్ మాత్రమే విధులు నిర్వహించాడు. ఈ నెల 22న సాక్షి దినపత్రికలో 'ఒత్తిడిలో బల్దియా ఉద్యోగులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై ఉద్యోగులు, సిబ్బందితో పాటు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ కూడా పునరాలోచించారు. కంప్యూటర్ ఆపరేటర్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు కార్పొరేషన్ ఉద్యోగులు కూడా సెలవు రోజులు, ఆదివారాలు, రెండో శనివారాల్లో సైతం ఫిబ్రవరి నుంచి డ్యూటీలు చేశారు. సెలవులు అడిగినా మంజూరు చేయలేదు. దాంతో విరామమెరగకుండా 3 నెలలుగా ఉద్యోగులు సెలవుల్లేకుండా విధులు నిర్వహించారు. దాంతో నిన్న శనివారం సాయంత్రమే (25న) తాము విధులకు హాజరుకావడం లేదంటూ ముందస్తుగా ఆయా సెక్షన్ల హెడ్‌లకు మౌఖికంగా తెలిపారు. దాంతో కమిషనర్ దిలీప్ కార్పొరేషన్‌కు సెలవు ప్రకటించారు.

పట్టణంలో కోతులు.. ప్రజలకు తిప్పలు

- కాలనీల్లో గుంపులుగా సంచారం
- బయటకు వెళ్లాలంటే జంకుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో రోజురోజుకు కోతుల బెడద అధికమవుతోంది. పలు వార్డుల్లో కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ఇళ్లలోకి వచ్చి ప్రజలపై దాడి చేస్తున్నాయి. ఇల్లంతా చిందర వందర చేస్తున్నాయి. మున్సిపల్ అధికారులకు ప్రజలు ఎన్నిసార్లు కోతుల సమస్య గురించి విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. కోతులతో పాటు కుక్కలు కూడా కాలనీలో సైర్వ విహారం చేస్తున్నాయి. కోతుల దెబ్బకు ఇళ్ల తలుపులు ఎప్పుడూ వేసుకోవాల్సి వస్తోంది. పట్టణంలోని 36, 11, 29, 32, 33, 13వ వార్డుల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది.



చెరువు కట్ట సమీపంలో కోతుల సమూహం

కోతులను తరలించాలి

పట్టణంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. ప్రతిరోజు ఇంట్లో నుంచి బయటకు వచ్చే సరికి ఆరుబయట కోతుల గుంపు ఉంటోంది. ఇంటి ముందు ఊడుద్దామన్నా కోతులు దాడులు చేస్తున్నాయి. అధికారులు స్పందించి కోతులను తరలించాలి.

– రాజవ్వ, 33వ వార్డు, ఆర్మూర్

ప్లాస్టిక్ బాటిళ్లలో నీటిని తాగొద్దు

ఖలీల్‌వాడి: ప్రపంచ పర్యావరణంపై అవగాహన దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే.. హైదరాబాద్ డివిజన్‌లోని నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో డాక్టర్ దీప ఆధ్వర్యంలో నాలుగో రోజు ప్లాస్టిక్ వస్తువుల వినియోగం– పర్యావరణంపై వాటి దుష్ప్రభావం మీద ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు వినియోగించటం ద్వారా వచ్చే ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ప్రయాణికులు తమ వెంట ప్లాస్టిక్ రహిత మంచినీటి సీసాలు తీసుకుపోవాలని సూచించారు. అనంతరం స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. హెల్త్ ఇన్‌స్పెక్టర్ ప్రేమసాగర్, స్టేషన్ మేనేజర్ సదాశివుడు, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ చంద్రశేఖర్, రైల్వే రక్షక దళ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఖలీల్‌వాడి: నిజామాబాద్ అర్బన్ న్యూస్ పేపర్ ఏజెంట్స్ అండ్ బాయ్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నగరంలోని జంపాల చంద్రశేఖర్ ట్రస్ట్ గ్రంథాలయంలో ఎన్నికలు నిర్వహించారు. రణం రవీందర్ గౌడ్ 15 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందగా, ప్రధాన కార్యదర్శిగా దూస రవికుమార్, కోశాధికారిగా కొక్కొండ రాజగోపాల్‌ని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వనమాల సత్యం, నిజామాబాద్ అర్బన్ గౌరవ సలహాదారులు బుచ్చిలే తుకారాం, సిర్న లక్ష్మీకాంతం ఎన్నికలను పర్యవేక్షించి ఫలితాలను ప్రకటించారు.

ఘనంగా పోచమ్మ పండుగ

సిరికొండ: గడ్కోల్, న్యావనంది, మైలారం, హుస్సేన్‌నగర్ తదితర గ్రామాల్లో పోచమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, పోతరాజుల విన్యాసాలు, బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు సమర్పించారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని మొక్కులు తీర్చుకొని అమ్మవార్లకు పూజలు చేశారు.



గడ్కోల్‌లో బోనాలను తీసుకెళ్తున్న గ్రామస్తులు

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

కమ్మర్‌పల్లి: ముందస్తు వర్షాలతో తడిసిపోయిన వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బషీరాబాద్‌లో తడిసిపోయిన వడ్లను పరిశీలించి మాట్లాడారు. ఎంపీ అర్వింద్‌తో మాట్లాడి ఆర్డీవోతో తగిన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు బద్దం రమేష్‌రెడ్డి, నాయకులు సతీష్, సున్నం మోహన్, సోమ నరేష్, కొత్తపల్లి గణేష్, నర్ర ముత్తెన్న, శ్రీవర్ధన్, అభిలాష్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	97,200	వెండి(కిలో)	1,02,500
22 క్యారెట్స్	89,725		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	150	200	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	35	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	90	మామిడికాయ	40	60

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 ఏస్(తెలుగు)-1.30, 7.35
- మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-4.30, 10.30
- స్క్రీన్-2 ఒక బృందావనం(తెలుగు)-11.00
- నిశ్శబ్ద ప్రేమ(తెలుగు)-4.30
- సింగిల్(తెలుగు)-1.30, 7.30, 10.30
- స్క్రీన్-3 ఒక బృందావనం(తెలుగు)-4.30, 10.20
- లిలో అండ్ స్టిచ్(ఇంగ్లీష్ 3డీ)-1.30 , 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 మిషన్ ఇంపాజిబుల్ -10.10, .25, 10.40 సింగిల్(తెలుగు)-1.40, 7.55
- స్క్రీన్-2 లిలో అండ్ స్టిచ్(3డీ తెలుగు)-11.30,2.00
- ఏస్(తెలుగు)-4.30, 10.20
- ఒక బృందావనం(తెలుగు)-7.40
- స్క్రీన్-3 భూల్ చుక్ మాఫ్(హిందీ)-11.35, 8.00, 10.40
- ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(తెలుగు)-2.15
- హిట్(తెలుగు)-4.45
- స్క్రీన్ -4 వీరరాజు-1991(తెలుగు)-11.00
- వర్షం(తెలుగు)-1.40 -శుభం(తెలుగు)-7.30
- ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(ఇంగ్లీష్)-5.00, 10.10

లలితామహల్ యమదొంగ | దేవి సింగిల్

నటరాజ్ మిషన్ ఇంపాజిబుల్ | విజయ్ హిట్